క్లుప్తంగా

వేతనాలు అందించాలి



మోపాల్: జీపీ సిబ్బందికి వేతనాలు అందించాలని కారొబార్లు మంగళవారం ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీవో కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా కారొబార్లు, మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నందు, వేణు, శ్రీనివాస్, అజయ్, అరుణ్ భూలక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌కు చెందిన బోదాస్ ప్రియాంక మొబైల్ ఫోన్‌ను ఎస్సై యాదగిరి గౌడ్ మంగళవారం ఆమెకు అప్పగించారు. బాధితురాలి ఫోన్ పోయిందని పీఎస్ లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో ద్వారా ఫోన్ ఎక్కడుందో కనుగొన్నామని అన్నారు. సిబ్బంది ఉన్నారు.

ఆలయంలో పూజలు



మోపాల్: బోర్గాం(పి)లో ఉన్న శ్రీవల్లి దేవసేన శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం స్కంద షష్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొందరు భక్తులు స్వామి వారికి మూడు కిలోల వెండి దోతిని బహూకరించారు. అనంతరం స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సురేశ్, హన్మాండ్లు, మల్లారెడ్డి, సాయిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు



సుభాష్‌నగర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రామచందర్‌రావును అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి హైదరాబాద్‌లో శాలువాతో సత్కారించి, పుష్పగుచ్ఛంతో మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాంచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ బలపడుతుందని ధీమా వ్యక్తంచేశారు.

భగవద్గీత అందజేత



నిజామాబాద్‌రూరల్: భగవద్గీత వ్యక్తిత్వ వికాస గ్రంథమని జీజీ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ సేర్ల దయానంద్ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ ప్రాంతంలో స్థానిక తెలుగు ప్రజల కు భగవద్గీతలను మంగళవారం అందజేశారు. కొక్కుల సందీప్, రవళి, వెన్నెల, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బెల్లయ్య నాయక్‌ను కలిసిన సుభాష్ జాదవ్



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ నగరంలో పర్యటించారు. మంగళవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ బెల్లయ్యనాయక్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. నాయకులు తారాచంద్ నాయక్, యాదగిరిలు ఉన్నారు.

పట్టాభిరామ్ మృతి తీరని లోటు

నిజామాబాద్ రూరల్: ప్రముఖ మెజీషియన్ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ మృతి తీరని లోటని మెజీషియన్ జాదూ యుగందర్ రంగనాథ్ అన్నారు. పట్టాభిరామ్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారన్నారు. గత 40 ఏళ్లుగా వారితో ప్రత్యేక అనుబంధాన్ని పెన వేసుకున్నట్లు రంగనాథ్ పేర్కొన్నారు.

వైద్యులు.. కనిపించే దేవుళ్లు

- జాతీయ వైద్యుల దినోత్సవంలో వక్తలు
- వైద్యులను సన్మానించిన స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు



వైద్యులను సన్మానిస్తున్న చంద్రశేఖర్



వైద్యులు, చార్టర్డ్‌అకౌంటెంట్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఇందూరు సభ్యులు

నిజామాబాద్ నాగారం/ నిజామాబాద్ రూరల్/ సిరికొండలో: కనిపించని దైవాన్ని నిత్యం పూజిస్తే, కనిపించే దేవుళ్లయిన వైద్యులను నిరంతరం కాపాడుకోవాలని పలువురు వక్తలు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గంలోని పలువురు వైద్యులను మంగళవారం పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. డాక్టర్లు తమ వైద్య సేవలతో పాటు సమాజానికి నిస్వార్థంగా సేవలందించడంలో రెడ్ క్రాస్‌కు ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని రెడ్‌క్రాస్ అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా అత్యవసర సేవల్లో రెడ్‌క్రాస్‌తో భాగస్వామ్యంగా ఉన్న వైద్యులు టి జీవన్‌రావు, టి నాగేశ్వర్ రెడ్డి, జి కొలయ్య, రవీంద్రనాథ్ సూరి, విబూది రాజేశ్, నీలి రాంచందర్, సవిత రాణి, బొగ్గుల రాజేశ్, కొట్టూరు శ్రీశైలం, అశ్విన్ కుమార్ రెడ్డి, జమల్పూర్ రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, గోక అరుణ్‌బాబు, పోచయ్య, బొద్దుల రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్ అనంతకులకర్ణి, పద్మజాకులకర్ణిలను సభ్యులు సన్మానించారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, ఆరోగ్యకర సమాజం కోసం వైద్యులు చేస్తున్న నిర్విరామ కృషి అభినందనీయమని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందూర్ మదర్ హుడ్ ఆస్పత్రిలో డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ లింబాద్రి, పి రాఘవేందర్, ప్రోగ్రాం చైర్మన్ కరిపె రవీందర్, పి లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, గంగాదాస్, బి తేజస్విని, బి రాజేశ్ పాల్గొన్నారు.

తెలుగు వెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీతారాంనగర్‌లో ఉన్న కార్యాలయంలో వైద్యులు బాగన్న, భాస్కర్‌రాజు, లింగం, ఆర్ సత్యపాల్, శ్రీనాథ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో వీపీ చందన్‌రావు, వెంకటస్వామి ఉన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ అరవింద్, సీనియర్ పీఎంపీ లక్ష్మీరాజ్యంను ప్రిన్సిపాల్ సన్మానించారు.

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు శాఖ ఆధ్వర్యంలో బ్రాహ్మణ డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్లను సన్మానించారు. కార్యక్రమంలో రమేశ్‌బాబు, కంజర్కర్ భూపతిరావు, లక్ష్మీనారాయణ భరద్వాజ్, కోస్లీ చంద్రశేఖర్, అమర్, జయంతిరావు, మధుసూదన్ శర్మ, రాజ్‌కాంత్‌రావు, పురుషోత్తంరావు పాల్గొన్నారు.



సన్మానించిన వైద్యులతో రెడ్‌క్రాస్ సభ్యులు



సిరికొండలో వైద్యులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్



రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో..

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

మోపాల్ : ఆయిల్‌పామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు అర్జించవచ్చని నిజామాబాద్ రూరల్ హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్ అన్నారు. మంగళవారం మండలంలోని కులాస్‌పూర్‌లో ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ పంట ఒకసారి నాటితే 30 ఏళ్ల వరకు నిరంతరాయంగా దిగుబడి వస్తుందని తెలిపారు. మొదటి నాలుగేళ్ల ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకంగా ఎకరానికి రూ.4200 నేరుగా రైతు ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. రైతులు ఆయిల్‌పామ్ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో ప్రీ యూనిక్ కంపెనీ ఏరియా మేనేజర్ నవీన్, క్లస్టర్ అధికారి అరుణ్ కుమార్, భూమేశ్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్ తండాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం మండల ప్రత్యేక అధికారి యోహాన్ ఎంపీడీవో బుక్య లింగం నాయక్ తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు బేస్మెంట్ లెవల్‌కు చేరుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. యాప్‌లో వివరాల నమోదు చేసి లబ్ధిదారులకు త్వరగా డబ్బులు అందేలా చూడాలని జీపీ కార్యదర్శికి సూచించారు. సమీపంలోని నర్సరీని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నిజామాబాద్ సిటీ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని శివాజీనగర్‌లోని బీఎల్‌టీయూ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సిద్ధిరాములు, నాయకులు, వేణు,రవి, బీడీ కార్మికులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 9న చేపట్టే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ముస్కె సుధాకర్ పిలుపునిచ్చారు. కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు రాజేశ్వర్, కిషన్, సాయన్న, కిరణ్, రవికుమార్, గంగాధర్, చరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వాహన చట్టాన్ని సవరించాలి

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని, మోటారు వాహన చట్టాన్ని-2019ను సవరించాలని సీఐటీయూ నాయకుడు కటారి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం నాగారంలోని ఆర్టీఏ కార్యాలయంలో డీటీవో రాహుల్‌కుమార్‌కు ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మె నోటీసును అందించారు.

వన మహోత్సవానికి సిద్ధంగా ఉండాలి



మోపాల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో రాములు నాయక్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 21 జీపీల్లో 3 వేల చొప్పున మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అదేవిధంగా గ్రామంలోని పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పరిశీలించి శుభ్రం చేయించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీవో సునీత, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ సాగర్, టీఏలు, జీపీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటాల కోసం మహాసభలు

సిరికొండ : రైతాంగ పోరాటాల బలోపేతం కోసం అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం తెలిపారు. మండలంలోని గడ్కోల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోర్తాడ్‌లో ఈ నెల 4న ఏఐయూకేఎస్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రథమ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేశ్, కిషన్, దామోదర్, పరమేశ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



తెయూలో ఎస్బీఐ ఆవిర్భావ దినోత్సవం

తెయూ(డిచ్‌పల్లి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ బ్రాంచ్ మేనేజర్ శివనారాయణ సింగ్‌తో కలిసి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి కేక్ కట్ చేశారు. అనంతరం తెయూకి రూ. ఎనిమిది లక్షల విలువైన అంబులెన్స్ వాహనాన్ని అందించినందుకు రిజిస్ట్రార్ బ్యాంకు మేనేజర్‌కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ కె సంపత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్, పాత నాగరాజు, ఆరతి, పున్నయ్య, రవీందర్ రాథోడ్, గిరిప్రసాద్, రమా తదితరులు పాల్గొన్నారు.



విచారణ చేపట్టాలి

జక్రాన్‌పల్లి: సంగారెడ్డి జిల్లా పాశం మైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో 30 మంది కార్మికులు మరణించడం, అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన ఘటనపై విచారణ చేపట్టాలని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సొప్పరి గంగాధర్, సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సొసైటీ భవన నిర్మాణం

- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- ఇబ్బంది పడుతున్న రైతులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని కాలూర్‌లో నిర్మిస్తున్న ఎరువుల నిల్వ గోడౌన్, సొసైటీ కార్యాలయ పనులు నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం గత ప్రభుత్వ హయాంలో నాటి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గుండారం ప్రాథమిక వ్యవసాయ సంఘం నిధుల నుంచి రూ.12 లక్షలతో కాలూర్‌లో భవన నిర్మాణంచేపట్టారు. కానీ అది స్లాబ్ లెవల్ వరకు వచ్చి ఆగిపోయాయి.

ఇదీ పరిస్థితి..

గుండారంలోని ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘ పరిధిలోని కాలూర్, ఖానాపూర్ గ్రామాల రైతులకు విత్తనాలు, ఎరువులు, బ్యాంకు పనులకు ఇబ్బందికరంగా ఉందని గుండారం సొసైటీ కార్యవర్గ సభ్యులు కాలూర్‌లో ఎరువుల గోడౌన్, బ్యాంక్ నిర్మాణ పనులు చేపట్టారు. అప్పట్లో గుండారం సొసైటీ నుంచి మంజూరు చేసిన రూ. 12 లక్షల నిధులతో స్లాబ్ లెవల్ వరకు చేపట్టారు. ప్రస్తుతం పనులు ముందుకు సాగడం లేదు. పనులు పూర్తయితే ఇబ్బందులు తీరుతాయని రైతులు పేర్కొంటున్నారు.

రూ. ఐదు లక్షల నిధులు మంజూరు

కాలుర్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెండు నెలల క్రితం వచ్చిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సొసైటీ భవన నిర్మాణానికి రూ. పది లక్షల నిధులు మంజూరు చేయాలని రైతులు, నాయకులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. ఐదు లక్షల నిధులను మంజూరు చేశారు. మంజూరైన నిధులతో పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.



కాలూరులో అసంపూర్తిగా ఉన్న సొసైటీ, కార్యాలయ భవనం

అందుబాటులోకి తేవాలి

రైతుల సౌలభ్యం కోసం నిర్మిస్తున్న ఎరువుల, విత్తనాల గోడౌన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో గుండారంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘానికి వెళ్లి రావడానికి ఇబ్బందిగా ఉంది.

– గంగాధర్, రైతు, కాలూర్

పనులు ప్రారంభిస్తాం

కాలుర్‌లో రైతులకు గోడౌన్, సొసైటీ కార్యాలయాలను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తాం. పనులు ప్రారంభిస్తాం. మంజూరైన నిధులతో పనులు చేపడతాం. రైతులు ఆందోళన చెందొద్దు.

– దాసరి శ్రీధర్, గుండారం సొసైటీ చైర్మన్

నేటి చిత్రం



గంగాస్థాన్‌లో ఇంటి ఎదుట నిలచిన మురికి నీరు

పడకేసిన పారిశుద్ధ్యం

నిజామాబాద్ రూరల్: నగరంలోని గంగస్థాన్ ఫేస్–1లో పారిశుధ్యం పడకేసింది. మురికి కాలువలు చెత్తతో నిండిపోవడంతో ఇళ్ల ఎదుట మురికి నీరు పారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు విన్నవించినా స్పందించడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

– వంజర అశోక్, గంగస్థాన్ ఫేస్–1

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత



ఎడపల్లిలో విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి
- ఎడపల్లి గురుకుల కళాశాలలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు అభినందన

బోధన్: విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మంగళవారం ఎడపల్లిలోని గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యార్థులను సన్మానించి అభినందించారు. కొత్తగా ప్రవేశ పెట్టిన ఒకేషనల్ అగ్రికల్చర్ ,బ్యూటీ వెల్‌నెస్ కోర్సులకు సంబంధించిన ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కళాశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కోర్సులకు ప్రభుత్వం రూ.3 లక్షల విలువ చేసే పరికరాలను అందించింది.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కో–ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, రజితయాదవ్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, నాయకులు కళాశాల ప్రిన్సిపల్ గంగాశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

బోధన్, సాలూర, ఎడపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలి

బాల్కొండ: పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం బాల్కొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మండలంలోని నాగాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గదులను పరిశీలించారు. విద్యార్థుల కోసం చేస్తున్న వంటను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కేజీబీవీ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ శ్రీధర్, ఎంఈఓ రాజేశ్వర్, స్పెషల్ ఆఫీసర్ భవాని, సిబ్బంది తదితరులున్నారు.



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,900	వెండి(కిలో)	1,10,500
22 క్యారెట్స్	90,372		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	క్యాప్సికం	50	90
బెండకాయ	50	80	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	80	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీన్నీసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	40	60	గోబిపువ్వు	40	60
పాలకూర	50	80	బీట్‌రూట్	30	60
మెంతికూర	50	80	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
మార్గన్(తెలుగు)-5.25, 10.50
స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
మార్గన్(తెలుగు)-4.35
ఎఫ్ వన్ (ఇంగ్లిష్)-7.25, 10.40
స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
మా (హిందీ)-1.35, 7.55
విజయ్ కుబేర దేవి కన్నప్ప
నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్